డయల్ యువర్ ఎస్పీకి పెరుగుతున్న ఆదరణ

- రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్న ఫిర్యాదులు
- బుధవారం ఒక్కరోజే 9 ఫిర్యాదులు
- ప్రతి ఫిర్యాదును పరిష్కరించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది
- రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ

గుంటూరుక్రైం, మార్చి 9 (ప్రభన్యూస్) : పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పోలీస్ పై ఉందని గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ అన్నారు. గుంటూరుసిటీలోని రూరల్ ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. డయల్ ఎస్పీ కార్యక్రమంలో ఫోన్ ద్వారా మొత్తం 9 ఫిర్యాదులు రాగా వాటిలో, విజయనగరం నుంచి ఆన్ లైన్ మోసంపై ఒక వ్యక్తి ఫిర్యాదు చేసారు. కర్నూల్ జిల్లా నుంచి ఫోన్ ద్వారా మరొక ఫిర్యాదు రాగా బాధితులతో ఎస్పీ మాట్లాడుతూ మీ సమస్యలను మీ జిల్లాల ఎస్పీల దృష్టికి తీసుకు వెళ్లానని తెలియజేసారు. గుంటూరు రూరల్ జిల్లా పరిధి నుంచి వచ్చిన 7 ఫిర్యాదులపై, జూమ్ యాప్ ద్వారా సంబంధిత ఎస్ఐ, సీఐ, డీఎస్పీలతో మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుపై విచారించి కేసు నమోదు చేసి, బాధితునికి ఎఫ్ఐఆర్ కాపీని అంద జేయాలని, బాధితు నికి న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ జూమ్ మీటింగ్ లో పోలీస్ అధి కారు లకు సూచించారు.

ఫోన్ ద్వారా ఫిర్యాదులు స్వీకరిస్తున్న రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ

బైకుల చోరీ కేసులో నిందితుడి అరెస్టు

మంగళగిరి, మార్చి 9 (ప్రభన్యూస్) : పట్టణంలో ద్విచక్ర వాహనాలను అపహరిస్తూ పోలీసుల కళ్ళుగప్పి తిరుగుతున్న కుప్పు రావు కాలనీకి చెందిన బత్తిన కోటేశ్వరరావు అనే నిందితుడిని బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్దనుండి 8 బైక్ లు, 3 కుట్టు మిషన్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాంబాబు విలేకరుల సమావేశం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సీఐ భూషణం, ఎస్ఐలు నారాయణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

నాటు సారాతో ప్రాణాలకే ముప్పు

- ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వినయ్‌కుమార్
- పాపాయపాలెంలో 20 లీటర్ల నాటు సారా స్వాధీనం

క్రోసూరు, మార్చి 9 (ప్రభన్యూస్) : బెల్లంకొండ మండలం పాపాయపాలెం గ్రామంలో కామిరెడ్డి ధనలక్ష్మి అనే మహిళవద్ద 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో వినయ్‌కుమార్ బుధవారం తెలిపారు. సారా తయారికి ఎరువులు, వివిధ రకాల రసాయనాలతో పాటు మురుగునీటితో తయారు చేస్తున్నారని తెలిపారు. దాడుల్లో ఎస్ఐ రిహానా, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ASHRITHA DANDA, D/O. RAGHAVAIAH DANDA, Resident Of At D.No. 1-114, Athota, Kollipara Mandal, Guntur District-522306, Andhra Pradesh I have Changed My Name to **AASHRITHA DANDA**, here After My Name is Know as **AASHRITHA DANDA.**

గంజాయి మత్తులో యువకుడిపై దాడి

తాడేపల్లి, మార్చి 09 (ప్రభన్యూస్) : గంజాయి మత్తులో పట్టణంలోని లంబాడీ పేటకు చెందిన ఓ యువకుడిపై ఆర్ఎంఎస్ కాలనీ వద్ద ఐదుగురు విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. వారు చెప్పిన పని చేయనందుకు కక్ష పూరితంగా దాడి చేశారని యువకుడి తలిదండ్రులు ఆరోపించారు. గతంలో పలు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న యువకులు ఈ ఘటనకు పాల్పడినట్లు తెలుస్తోంది. కొంత కాలంగా గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వారికి సలాం హోటల్ సెంటర్, ఆర్ఎం ఎస్ కాలనీ, లంబాడీ పేట ప్రాంతాలు అడ్డలుగా మారాయి. కొద్ది రోజుల క్రితం ఇదే ప్రాంతంలో హోం గార్డుపై కూడా గంజాయి బ్యాచ్ దాడి చేశారు. రాజీకి రావాలని దాడికి గురైన యువకుని కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాల్పడుతన్నట్లు సమాచారం. పోలీసులు ఆ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి ఇటువంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

తాడేపల్లి, మార్చి 09 (ప్రభ న్యూస్) : ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని బుధవారం ఉదయం మంగళగిరి పోలీసులు పెనుమాకలో పట్టుకున్నారు. ఈ సందర్భంగా బియ్యాన్ని, ఆటోను తాడేపల్లి పోలీసు స్టేషన్ కు తరలించారు. రేషన్ బియ్యాన్ని యర్రబాలెం నుంచి విజయవాడకు ఆటోలో తరలిస్తోండగా పెనుమాక ఉన్నత పాఠశాల వద్ద మంగళగిరి పోలీస్ కానిస్టేబుల్ పట్టుకుని కేసు నమోదు చేసుకున్నారు.

పంజాబ్ & సింధ్ బ్యాంక్
బి.ఓ: 4/15, బ్రాడీపేట, గుంటూరు-522002

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002) యొక్క రూల్ 8(1) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద **పంజాబ్ & సింధ్ బ్యాంక్** అధీకృత అధికారి దిగువ పేర్కొనబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి **60 రోజులలోపు** నోటీసులో పేర్కొన్న సదరు క్యుములేటివ్ మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత (లు) / గ్యారంటారు (లు) ను కోరడమైనది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **04.03.2022** రోజున, పై రూల్స్ యొక్క రూల్ 8 తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరచుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే దిగువ పేర్కొనబడిన మొత్తాలు & ఆపై ఖర్చుల కొరకు **పంజాబ్ & సింధ్ బ్యాంక్** వారి ఛార్జికి లోబడి ఉండగలదు.

1.	**రుణగ్రహీతలు / గ్యారంటారు పేరు: 1) శ్రీమతి నూతలపాటి నాగజ్యోతి (రుణగ్రహీత) భర్త శ్రీ నూతలపాటి బాల అశోక్,** ఫ్లాట్ నెం.4, 3వ అంతస్తు, ఎబిహెచ్ఐ గ్రాండ్, డోర్ నెం.162, కొరిటిపాడు గ్రామం, ముత్యాల రెడ్డి నగర్, గుంటూరు. **2) శ్రీ నూతలపాటి అశోక్ కుమార్ ఉరఫ్ బాల అశోక్ (రుణగ్రహీత) తండ్రి శ్రీ వెంకటరావు,** ఫ్లాట్ నెం.4, 3వ అంతస్తు, ఎబిహెచ్ఐ గ్రాండ్, డోర్ నెం.162, కొరిటిపాడు గ్రామం, ముత్యాల రెడ్డి నగర్, గుంటూరు. **డిమాండ్ నోటీసు తేది: 02.12.2021** **బాకీ మొత్తం రూ. 63,38,980.37 (అరవై మూడు లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు మాత్రమే)** + 01.12.2021 నుండి వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరణ:** టైటిల్ డీడ్ వివరాలు: నూతలపాటి నాగజ్యోతి మరియు నూతలపాటి అశోక్ కుమార్ అలియాస్ బాల అశోక్ పేరున వ్రాయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4580/2018, తేది: 15.10.2018 ప్రకారం, 79.6 చ.గ.ల విస్తీర్ణం, గుంటూరు, ముత్యాలరెడ్డి నగర్, కొరిటిపాడు గ్రామం, డి.నెం.162, ఎబిహెచ్ఐ గ్రాండ్, 3వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం. 4 వద్ద ఉన్న ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** సైడ్ ఖాళీ స్థలము, **దక్షిణం:** వెనుక ఖాళీ స్థలం, **పడమర:** సైడ్ ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఉమ్మడి మెట్లు మరియు లిఫ్ట్.
2.	**రుణగ్రహీతలు / గ్యారంటారు పేరు: 1) శ్రీమతి అలకుంట లక్ష్మి భర్త శ్రీ అలకుంట రాము,** డి.నెం. 25-24-32, 2వ లేన్, కెవిపి కాలనీ, గుంటూరు. **2) శ్రీ అలకుంట రాము తండ్రి శ్రీ అలకుంట వెంకటేశ్వర్లు,** డి.నెం. 25-24-32, 2వ లేన్, కెవిపి కాలనీ, గుంటూరు. **డిమాండ్ నోటీసు తేది: 02.12.2021** **బాకీ మొత్తం రూ. 45,53,202.25 (నలభై ఐదు లక్షల యాభై మూడు వేల రెండు వందల రెండు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే)** + 01.12.2021 నుండి వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరణ:** శ్రీమతి అలకుంట లక్ష్మి పేరున వ్రాయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 6222/2017, తేది: 21.10.2017ప్రకారం, 118 చ.గ.ల విస్తీర్ణం, గుంటూరు, నల్లపాడు, సీతారామ టౌన్‌షిప్ దగ్గర, డోర్ నెం.4-347/బి దగ్గర, డి.నెం.403/సి వద్ద ఉన్న ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఖాజా చంద్రమోహన్‌నకు చెందిన ప్లాట్ నెం.15, **పడమర:** మూకల గురవారెడ్డి ఆస్తి, **ఉత్తరం:** ఖాజా చంద్రమోహన్‌నకు చెందిన ప్లాట్ నెం.16.
3.	**రుణగ్రహీతలు / గ్యారంటారు పేరు: 1) శ్రీ గద్దం ప్రభుదాస్ తండ్రి అచ్చయ్య,** 5-60-3/188, కొబాల్‌పేట్, 7వ లేన్, పట్టాభిపురం, గుంటూరు. **2) శ్రీ గద్దం మూర్తి తండ్రి ప్రభుదాస్,** 5-60-3/188, కొబాల్‌పేట్, 7వ లేన్, పట్టాభిపురం, గుంటూరు. **3) శ్రీమతి గద్దం శాంతకుమారి భర్త ప్రభుదాస్,** 5-60-3/188, కొబాల్‌పేట్, 7వ లైన్, పట్టాభిపురం, గుంటూరు. **4) శ్రీ గద్దం మూర్తి రాజు,** 5-60-3/188, కొబాల్‌పేట్, 7వ లైన్, పట్టాభిపురం, గుంటూరు. **5) శ్రీ గుమ్మడి నాగేశ్వర రావు,** లయోల పబ్లిక్ స్కూల్, క్యూ నెం.3, నల్లపాడు, గుంటూరు. **డిమాండ్ నోటీసు తేది: 20.12.2021** **బాకీ మొత్తం రూ. 4,36,041.25 (నాలుగు లక్షల ముప్పై అరు వేల నలభై ఒక్క రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే)** + 01.12.2021 నుండి వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరణ:** 1) శ్రీమతి గద్దం ప్రభుదాస్ పేరున వ్రాయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 5311/2013, తేది: 24.04.2013 ప్రకారం, 21.5 చ.గ.లు లేదా 17.98 చ.మీ.ల విస్తీర్ణంతో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు, కొబల్‌పేట 7వ లేన్, డోర్ నెం.16, 5-60-3/199 వద్ద ఉన్న ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** మానబత్తిని చంద్రయ్య ఆస్తి, **దక్షిణం:** తిప్పబత్తిని పాపులమ్మ ఆస్తి, **పడమర:** గల్లీ, **ఉత్తరం:** గద్దం మూర్తయ్య ఆస్తి. 2) శ్రీమతి గద్దం ప్రభుదాస్ మరియు గద్దం శాంత కుమారి పేరున వ్రాయబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 7411/2012, తేది: 27.07.2012 ప్రకారం, 151 చ.గ.లు విస్తీర్ణంతో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంటూరు, నల్లపాడు, ఎస్‌సి కాలనీ, డి.నెం.460/ఎ వద్ద ఉన్న ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** 6 అడుగుల వెడల్పు పంచాయతీ బజారు, **దక్షిణం:** దాసరి రత్నరాజు మరియు ఇతరుల ఆస్తి, **పడమర:** గుంటూరు బాబూరావు ఆస్తి, **ఉత్తరం:** స్మశాన వాటిక.

తేది: 04.03.2022 సం/- అధీకృత అధికారి,
ప్రదేశము: గుంటూరు పంజాబ్ & సింధ్ బ్యాంక్

kotak **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 27, బికెసి, సి27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబాయి- 400051.
ప్రాంతీయ కార్యాలయం: # 29-4-19, రహిమాన్ పార్క్ వాటర్ ట్యాంక్ ఎదుట, కోదండరామిరెడ్డి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520 002.

వేలం కమ్ అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ అఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్సుమెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే చేపట్టబడిన స్వాధీనతను అనుసరించి రుణగ్రహీత అనగా **1) శ్రీ యర్రంశెట్టి సోమనాథ్ తండ్రి చంద్రశేఖర్,** చిరునామా: నెం.8-10-17/3, కొత్త బావి బజార్, పాత పోలీస్ స్టేషన్ వెనుక, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522 601, అంధ్రప్రదేశ్, **వద్ద కూడా: 2) శ్రీ యర్రంశెట్టి సోమనాథ్ తండ్రి చంద్రశేఖర్,** నెం.8-104, కొత్త బావి బజార్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522 601, అంధ్రప్రదేశ్ **వద్ద కూడా: 3) శ్రీ యర్రంశెట్టి సోమనాథ్ తండ్రి చంద్రశేఖర్,** నెం.1-3-18, రామన్నపేట, కొరిటెపాడు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా, అంధ్రప్రదేశ్ వారి నుండి చెల్లింపు మరియు/లేదా పరిష్కారమయ్యే తేదీ వరకు వర్తించే రేట్ల వద్ద తదుపరి వడ్డీ ప్లస్ వర్తించే విధముగా తదుపరి వడ్డీ, అయిన అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి **05-03-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.66,49,410.70పైసలు (అరవై ఆరు లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల పది రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే)** రాబట్టుట కొరకు దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన"** స్థిరాస్తుల యొక్క వేలం ద్వారా అమ్మకం కొరకు సీలు వేసిన కవర్లో దిగువ సంతకందారునిచే ప్రతిపాదనలు కోరబడినవి.

హామీ గల ఆస్తి యొక్క వివరం

దిగువ ఆస్తులపై తనఖా : స్థిరాస్తుల వివరణ:

ఐటం నెం.1.మొత్తం 3520 చ.గ.లలో 182-2/9 చ.గ.ల విస్తీర్ణం, అసెస్‌మెంట్ నెం. 6307 మరియు 6306 పాత, కొత్త అసెస్‌మెంట్ నెం.లు 1021021446, 1021021445, డి.నెం.1-3-18 కలిగిన టి.ఎస్.నెం.496, బ్లాక్ నెం.7, కొత్త వార్డు నెం.2, పాత వార్డు నెం.1, రామన్నపేట, కొరిటెపాడు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కొరిటెపాడు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న ఆస్తి యావత్తూ. **సరిహద్దులు : తూర్పు :** కొంత విస్తీర్ణంలో దిగువ 2వ ఐటం త్రోవ మరియు కొంత విస్తీర్ణంలో మానం నాగేశ్వర రావుకు చెందిన ఆస్తి, 49.0 అ, **పడమర :** పులివర్తి వెంకట సుబ్బమ్మ మరియు కోట అన్నపూర్ణలకు చెందిన ఆస్తులు, 49.0 అ, **ఉత్తరం :** కొమ్మినేని సాంబయ్య మరియు కొమ్మినేని వీరయ్యలకు చెందిన ఆస్తులు, 33.6 అడుగులు, **దక్షిణం :** మాశెట్టి రాజగోపాల్ రావు, బి.బసవయ్య మరియు ఘటనేని పూర్ణయ్యలకు చెందిన ఆస్తులు, 33.6 అడుగులు. ఇట్టి సరిహద్దులలో ఆర్‌సిసి మరియు ఎసిసి జింక్‌షీట్ షెడ్ విత్ 2 పోర్షన్లు విత్ దానిపై ఉన్న నిర్మాణములు కలిగి 182 - 2/9 చ.గ.లు లేదా 152.16 చ.మీ.లు.

ఐటం నెం.2.: ఉమ్మడి త్రోవ కలిగిన మొత్తం 3520 చ.గ.లలో 16 చ.గ.లు లేదా 13.37 చ.మీ.ల విస్తీర్ణం కవర్ చేస్తూ, టి.ఎస్.నెం.496, బ్లాక్ నెం.7, కొత్త వార్డు నెం.2, పాత వార్డు నెం.1, రామన్నపేట, కొరిటెపాడు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కొరిటెపాడు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఉన్న ఆస్తి యావత్తూ. **సరిహద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు, 5.3 అడుగులు, **పడమర :** పై ఐటం నెం.1 లో పేర్కొనబడిన ఆస్తి, 5.3 అడుగులు. **ఉత్తరం :** కొమ్మినేని వీరయ్యకు చెందిన ఆస్తి, 27.0 అడుగులు, **దక్షిణం :** మానం నాగేశ్వర రావుకు చెందిన ఆస్తి, 27.0 అడుగులు. ఇట్టి సరిహద్దులలో కేవలం ఉమ్మడి త్రోవ యొక్క 16 చ.గ.లు లేదా 13.37 చ.మీ.ల విస్తీర్ణం కవర్ చేస్తూ. కావున పై రెండు ఐటంలు ఉమ్మడి త్రోవతోపాటు మరియు దానిపై అన్ని ప్రస్తుత నిర్మాణములతో ఆర్‌సిసి మరియు ఎసిసి జింక్ షీట్ ఇల్లు కలిగి 198.2/9 చ.గ.లు లేదా 165.71 చ.మీ.ల మొత్తం విస్తీర్ణం కవర్ చేస్తున్నవి.

రిజర్వు ధర రూ. 50,59,665/- , ఇఎండి మొత్తం రూ. 5,05,967/- (రిజర్వు ధర యొక్క 10% ఉంటుంది.)

దిగువ సంతకందారు **16.03.2022న ఉ॥11.30గం॥ల నుండి మ॥3.30గం॥ల** మధ్య ఆసక్తి గల కొనుగోలుదారులకు అతని ప్రతినిధి/ ఏజెంట్ ద్వారా సదరు ఆస్తులను పరిశీలించుకొనుటకు ఏర్పాట్లు చేసినారు. దిగువ సంతకందారు అతని పూర్తి విచక్షణ మేరకు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు నుండి అభ్యర్థనపై బ్యాంక్ యొక్క పనివేళలలో ఏదేని ఇతర పనిరోజులలో ఆసక్తి గల కొనుగోలుదారులకు అతని ప్రతినిధి/ఏజెంట్ ద్వారా సదరు ఆస్తులు పరిశీలనకు ఏర్పాటు చేయగలరు.

కవర్‌పై **శ్రీ యర్రంశెట్టి సోమనాథ్ (రుణగ్రహీత)** యొక్క విషయంలో ఆస్తి కొనుగోలు కొరకు అని పేర్కొంటూ సీలు వేసిన బిడ్డు పంపాలి. "అధీకృత అధికారి **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**, నెం.29-4-19, రెహమాన్ పార్క్, వాటర్ ట్యాంక్ ఎదుట, కోదండరామిరెడ్డి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002, అంధ్రప్రదేశ్, ఇండియా. చిరునామాకు **విజయవాడ** వద్ద చెల్లించబడే విధముగా **"కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్"** పేరున పైన తెల్పిన విధముగా బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) కొరకు షెడ్యూల్డ్ బ్యాంక్ యొక్కడిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్‌కు సీలు వేసిన కవర్లో బిడ్డరు **28-03-2022న సా॥4.00గం॥ల వరకు** దిగువ సంతకందారునికి చేరువిధముగా పంపాలి మరియు వేలం/అంతర్గత బిడ్డింగ్ అదే ప్రదేశం వద్ద **29-03-2022న మ॥12.00గం॥లకు** జరుగును. హాజరైన బిడ్డర్లు వారి ప్రతిపాదనలను సవరించి పెంచుకొనవచ్చును.

హామీ గల ఆస్తి యొక్క వేలం / అమ్మకం నిర్ధారణపై సఫలీకృతబిడ్డరు / కొనుగోలుదారు అదేరోజు బిడ్డింగ్ మొత్తం యొక్క **25%** (సదరు ఇఎండి మొత్తం యొక్క **10%** తో సహా) జమచేయాలి. మరియు మిగిలిన **75% 15రోజులలోపు** చెల్లించాలి. విఫలమైన యెడల బిడ్డర్‌చే ఇప్పటికే చెల్లించిన పూర్తి మొత్తం బ్యాంక్ వారిచే జప్తుచేయబడును.

నిబంధనలు మరియు షరతులు : (i) అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన"** మరియు అమ్మకం యొక్క నియమనిబంధనలు మేరకు మరియు దిగువ పేర్కొన్న నిబంధనలను అనుసరించి ఉంటుంది. అయితే అధీకృత అధికారి నియమనిబంధనలు మార్చుట లేదా వ్యత్యాసం చూపుటకు పూర్తి విచక్షణ హక్కు కలిగి ఉన్నారు. (ii)పై షెడ్యూలులో నిర్దేశించిన హామీ గల ఆస్తుల యొక్క వివరాలు అధీకృత అధికారి యొక్క ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి అయితే అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుగా తెలుపబడుట లేదా తెలుపకపోవుట కొరకు జవాబుదారికాదు. (iii)హామీగల ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు మరియు అమ్మకం అత్యధిక బిడ్డర్‌నకు నిర్ధారించబడును. అయితే అధీకృత అధికారి అత్యధిక బిడ్ లేదా ఏదేని లేదా అన్ని బిడ్లను అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు ఏ కారణం చూపకుండానే ఏదైనా బిడ్ అంగీకరించుట లేదా తిరస్కరించుటకు అతని పూర్తి విచక్షణ మేరకు హక్కు కలిగి ఉన్నారు. (iv)బిడ్ సమర్పించు సమయంలో బిడ్డర్లు సరైన డాక్యుమెంట్ల ద్వారా వారి గుర్తింపు యొక్క రుజువు సమర్పించాలి మరియు ప్రతినిధిగా వేలంలో ఒక వేళ వారు పాల్గొంటే అథరైజేషన్/రిజల్యూషన్/ పవర్ ఆఫ్ అటార్నీ ప్రిన్సిపల్ వారిచే వ్రాయబడిన మొదలగునవి కూడా సమర్పించాలి. (v) ఎట్టి పరిస్థితులలోనూ బిడ్డర్లు బిడ్లు విరమించుకొనుటకు అనుమతించబడరు. (vi)ఒక వేళ బిడ్లు తిరస్కరించబడితే అధీకృత అధికారి ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తుల యొక్క అమ్మకం కొరకు బిడ్డర్లు లేదా ఇతర వ్యక్తులతో సంప్రదింపులు చేయగలరు. (vii)రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు మొదలగు వాటితో సహా అన్ని చట్టబద్ధ బకాయిలు /ఇతర బకాయిలు కొనుగోలుదారు చెల్లించాలి. (viii) సదరు ఆస్తికి సంబంధించి అన్ని చెల్లింపులు అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ/సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటిఛార్జీలు మరియు ఏదేని ఇతర బకాయిలు లేదా పన్నులు సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు చెల్లించాలి. (ix)సఫలీకృత బిడ్డరు టిడిఎస్ కొరకు అమ్మకపు ధర యొక్క 0.75% (అమ్మకపు ప్రక్రియల యొక్క మొత్తంలో) చెల్లించాలి మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికెట్ సమర్పించాలి మరియు అధీకృత అధికారిచే ప్రతిపాదన అంగీకరించిన **15 పని రోజులలోపు** లేదా అధీకృత అధికారిచే తగిన విధముగా అటువంటి ఇతర పొడిగింపు సమయంలోపు ఇఎండి సర్దుబాటుతో అమ్మకపు ధర యొక్క పూర్తి మొత్తం (టిడిఎస్ కొరకు 0.75% మినహాయింపు తరువాత) జమచేయాలి. లేని యెడల బయానా సొమ్ము జప్తు చేయబడును. (x)రిజర్వు ధర కన్నా తక్కువ ఉన్న బిడ్లు పూర్తిగా తిరస్కరించబడును. (xi) ఇఎండి కొరకు అసలు డిమాండ్ డ్రాఫ్టులు/పే ఆర్డర్ లేకుండా సమర్పించిన బిడ్లు పూర్తిగా తిరస్కరించబడును. (xii) **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** లేదా దీని ఉద్యోగులు అమ్మకం కొరకు ఉంచిన ఆస్తులకు సంబంధించి ఏ వ్యక్తి నుండి అయినా ఏవేని క్లెయింల కొరకు బాధ్యులు కారు (xiii)ఏవేని ఇతర రుణభారాలు బ్యాంక్ వారికి తెలియవు. అధీకృత అధికారి లేదా బ్యాంక్ వారు వేలం వేయనున్న ఆస్తులకు సంబంధించి ఏదేని ఛార్జ్, లీన్, రుణభారాలు లేదా ప్రభుత్వం లేదా ఏవ్యక్తికి అయినా ఏవేని ఇతర బకాయిల కొరకు బాధ్యత వహించరు. ఆసక్తిగల బిడ్డరు చట్టబద్ధ బకాయిలు, ఆస్తి పన్ను బకాయిలు, విద్యుత్ బకాయిలు మొదలగు వాటితో సహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించి వారు స్వయంగా విచారించుకొనగలరు. (xiv) బ్యాంక్ వారికి అంగీకరించిన విధముగా వారు లేదా అందులో భాగానికి అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి బ్యాంకు యొక్క బకాయిలు అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు ఏ సమయంలోనైనా రుణగ్రహీతలు/గ్యారంటారు/లు/ తనఖాదారు/లుచే/ తరపున చెల్లించిన ఆస్తి యొక్క వేలం/అమ్మకం రద్దుచేయబడును. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏ సమయంలోనైనా అంగీకార యోగ్యం కాని ఏవేని లేదా అన్ని బిడ్లు అంగీకరించుట లేదా తిరస్కరించు హక్కు లేదా వాయిదా వేయుట/రద్దు చేయుట/సర్దుబాటు చేయుట/నిలిపివేయుటకు లేదా వేలం యొక్క నిబంధనలు మార్చుట చేయగలరు మరియు అతని నిర్ణయమే దీనికి సంబంధించి తుది నిర్ణయంగా ఉండగలదు. (xv) అమ్మకపు సర్టిఫికెటు బిడ్ సమర్పించిన వారి పేరున జారీచేయబడును. (xvi) తదుపరి వివరాల కొరకు **శ్రీ ఆర్ రామచంద్రన్ మొబైల్ నెం.9515662010, శేష శ్రీనివాసన్ మొబైల్ నెం.9916855444, పిఆర్‌యు నాగేంద్ర మొబైల్ నెం.9394083415** లో ఏదేని పనిరోజున కార్యాలయ వేళలలో సంప్రదించగలరు. (xvii) ఈ వేలం అమ్మకం ప్రచురణ SARFAESI Act క్రింద ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఇటీవలి నోటిఫికేషన్ అనుసరించి https://www.kotak.com/en/bank-auctions.html వద్ద తెలుపుతూ బ్యాంక్ యొక్క అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ఉంచబడినది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్సుమెంట్) రూల్స్ యొక్క రూల్ 8(6) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇప్పటికే పంపబడినది మరియు మొదటి వేలం అమ్మకం సంబంధించి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రప్రభ వార్తాపత్రికలలో 16-09-2021న ప్రచురించబడినది, తదుపరి మొదటి వేలం అమ్మకంకు సంబంధించి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రప్రభ వార్తాపత్రికలలో 11.01.2022న ప్రచురించబడినది, తదుపరి రెండవ వేలం అమ్మకం ప్రకటన ద్వారా, ఇందుమూలముగా పైన పేర్కొనబడిన విధంగా మొత్తంతోపాటు పైన పేర్కొనబడిన విధంగా తేదీ వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయాలను వేలం తేదీలోపు చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. లేని యెడల ఆస్తి వేలం వేయబడును/విక్రయించబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొబడును.

ప్రదేశం : గుంటూరు, తేది : 10-03-2022 సం/- అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్